తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
5 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 32
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలి

- హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి..
- తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయండి..
- రక్షణ శాఖ భూముల 2,450 ఎకరాలు కేటాయించండి.
- విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను నెరవేర్చాలి..
- బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయండి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

తరంగాలు-న్యూఢిల్లీ,

సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీలో తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 41 శాతం వాటాలున్నట్లు ప్రధానమంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. గనులు, ఖనిజాభివృద్ధి నియంత్రణ చట్టంలోని (ఎంఎండీఆర్) సెక్షన్ 11ఏ/17 (ఏ) (2) ప్రకారం వేలం జాబితా నుంచి శ్రావణపల్లి గనిని తొలగించాలని, అదే సెక్షన్ ప్రకారం గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ 3 గనులనూ -మిగతా 2 లో





## వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- వరద ముప్పు నుంచి వరంగల్ నగరానికి విముక్తి
- యుద్ధ ప్రతిపాదికన అభివృద్ధి పనులు
- వీలైనంత త్వరగా 2050 మాస్టర్ ప్లాన్
- కాళోజీ జయంతికి కళాక్షేత్రం సిద్ధం చేయాలి
- సూపర్ స్పెషాలిటీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి
- నిర్దేశిరచిన గడువులోగా పనులు చేయాల్సిందే
- వరంగల్ అభివృద్ధిపై మంత్రి పొంగులేటి సమీక్ష

తరంగాలు-హైదరాబాద్,

చారిత్రాత్మక వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ, వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని, ఈ నేపధ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన -మిగతా 2 లో



## ప్రధాని మోడీ రష్యా పర్యటన ఖరారు

-8నుంచి పది వరకు రష్యా, ఆస్ట్రియాల్లో పర్యటన
-ప్రధాని పర్యటనప విదేశాంగశాఖ వెల్లడి

న్యూఢిల్లీ,
ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటన ఖరారైంది. ఈ నెల 8-10వ తేదీల్లో ఆయన రష్యాతో పాటు ఆస్ట్రియాలో అధికారిక పర్యటన చేపట్టనున్నట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. గత అయిదేళ్లలో ప్రధాని మోదీకి రష్యా పర్యటన ఇది తొలిసారి కావడం గమనార్హం. ఉక్రెయిన్‌పై రష్యా -మిగతా 2 లో



## నీట్ పరీక్షను రద్దు చేయొద్దు

- సుప్రీంలో పిటిషన్ వేసిన 56మంది ర్యాంకర్లు
- 8న విచారణ జరుపనున్న సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు త్వరలోనే విచారణ -మిగతా 2 లో

# తెలంగాణ ఫలితాలతో మహా రైతుల బాధ



- రైతురాజ్యం పోయిందని ఆవేదన చెందారు
- మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రాక మానదు
- పలు జిల్లాల నేతలతో బిఆర్ఎస్ అధినే కెసిఆర్

తరంగాలు-గజ్వేల్,

దేశంలో రైతు రాజ్యం తెచ్చుకోవాలని భారాసతో కలిసి అడుగులేస్తూ ముందుకు కదిలిన మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల ప్రజలు మొన్నటి తెలంగాణ ఎన్నికల ఫలితాలతో తీవ్ర ఆవేదన చెందారని ఆ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. ఖమ్మం, మహబూబాబాద్, వేములవాడ, నర్సాపూర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల నుంచి తనను కలిసేందుకు వచ్చిన వారినుద్దేశించి ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం -మిగతా 2 లో

## తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

2



## తెలంగాణలో మళ్లీ రైతుల ఆత్మహత్యలు

- ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

తరంగాలు-హైదరాబాద్,

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలు నిత్యకృత్యం -మిగతా 2 లో

# రాష్ట్రానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోండి



- ఎపికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచండి
- రాష్ట్ర పునర్నిర్మాణానికి తోడ్పాటు అందించండి
- విబజన సమస్యలపైనా దృష్టి సారించండి
- ప్రధాని మోడీ, కేంద్రమంత్రులకు సిఎం చంద్రబాబు వినతి
- బిజబిజీగా ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు




తరంగాలు-న్యూఢిల్లీ,

కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సాయం కోరడంతో పాటు మౌలిక వసతుల కల్పన, అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని సిఎం చంద్రబాబు ప్రధాని మోడీని, మంత్రులను కోరారు. అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు, కీలక రహదారుల -మిగతా 2 లో

# బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలి..

(మొదటి తరువాయి)
సింగరేణికే కేటాయించాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనుల కేటాయింపు కీలకమైనందున, సింగరేణికే వాటిని కేటాయించాలని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో గురువారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. బొగ్గు గనుల కేటాయింపు, ఐటీఐఆర్ పునరుద్ధరణ, రక్షణ భూముల కేటాయింపు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. ప్రధానమంత్రి నివాసానికి మధ్యాహ్నం 12.30 గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు గంటసేపు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధానమంత్రితో చర్చించారు. ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. 2010 సంవత్సరంలో నాటి యూపీఏ ప్రభుత్వం హైదరాబాద్, బెంగళూరు నగరాలకు సమాచార సాంకేతిక పెట్టుబడుల ప్రాంతం (ఐటీఐఆర్) మంజూరు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఐటీ రంగంలో నూతన కంపెనీలు, డెవలపర్లను ప్రోత్సహించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం 3 క్లస్టర్లలో అందుకు అవసరమైన భూమిని గుర్తించిందన్నారు. 2014 తర్వాత ఐటీఐఆర్ ముందుకు సాగలేదని, హైదరాబాద్‌కు ఐటీఐఆర్ పునరుద్ధరించాలని పీఎంను సీఎం కోరారు. ప్రతి రాష్ట్రంలో ఒక ఐఐఎం స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయంగా తీసుకున్నా ఇప్పటివరకు తెలంగాణకు ఐఐఎం మంజూరు కాలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వెంటనే హైదరాబాద్‌లో ఐఐఎం మంజూరు చేయాలని, ఇందుకోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో సరిపడా భూమి అందుబాటులో ఉందని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీలో కాకుండా మరెక్కడైనా ఐఐఎం ఏర్పాటు చేస్తామన్నా ప్రత్యామ్నాయంగా భూ కేటాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయాన్ని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కోచ్ తయారీ కేంద్రానికి బదులు కాజీపేటలో పీరియాడికల్ ఓవరోలింగ్ వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు 2023 జులైలో రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించిందని తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాలకు కోచ్ ఫ్యాక్టరీలు మంజూరు చేసిన రైల్వే శాఖ కాజీపేటలో మాత్రం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని ప్రకటించడం సరికాదన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్ లో తెలంగాణను చేర్చాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్‌లో సెమీకండక్టర్ ఫ్యాబ్స్ ను నెలకొల్పేందుకు పలు కంపెనీలు ఆసక్తి కనపర్చుతున్నట్లు మోదీకి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఆయా కంపెనీల ప్రతిపాదనలు ప్రస్తుతం ఇండియా సెమీకండక్టర్ మిషన్ సమీక్షలో ఉన్నందున, ఇండియా సెమీకండక్టర్ మిషన్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు కల్పించాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ తొలి దశలో తెలంగాణ రాష్ట్రానికి తక్కువ ఇళ్లు మంజూరయ్యాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నాడు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు పీఎంఏవై మార్గదర్శకాలకు అనుగుణంగా లేకపోవడంతో తక్కువ ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు.

# వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

(మొదటి తరువాయి)
చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో జిల్లా మంత్రులు శ్రీమతి కొండా సురేఖ, శ్రీమతి దనసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సుధీర్ఘంగా ఆరు గంటలపాటు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి, ఐఆర్ఆర్ భూసేకరణ, ఓఆర్ఆర్ అలైన్ మెంట్, వరంగల్ మాస్టర్ ఎ÷-లాన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, కుడా మాస్టర్ ప్లాన్, కాళోజీ కళాక్షేత్రం, జిడబ్ల్యుఎంసి పరిధిలో రిటైనింగ్ వాల్ ల నిర్మాణం, వరద నివారణ చర్యలు, ఇంకుడు గుంతల నిర్మాణం, కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు, నర్సంపేట్ మెడికల్ కాలేజీ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణలో హైదరాబాద్ తర్వాత వరంగల్ అతి పెద్ద నగరమని ఈ నగరాన్ని, హైదరాబాద్ కు దీటుగా అభివృద్ధి పరిచేలా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. 2050 వరకు జనాభా పెరుగుదలకు అనుగుణంగా వరంగల్ నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ఎ÷-లాన్ ను తయారు చేయాలని మంత్రి గారు అధికారులను ఆదేశించారు. ఈ మాస్టర్ ఎ÷-లాన్ లో ఫార్మా సిటి, ఐటిధ సర్వీసెస్, మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, ఎకొ టూరిజం, ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, స్టేడియం, ఎయిర్ పోర్టు, లాజిస్టిక్స్ పార్కు, టూరిజం, ఖమ్మం-వరంగల్ రహదారిలో, కరీంనగర్-వరంగల్ రహదారిలో డంపింగ్ యార్డుల ఏర్పాటు వంటి అంశాలు ప్రధానంగా ఉండేలా మాస్టర్ ఎ÷-లాన్ ను వీలైనంత త్వరగా తయారుచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టు కు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిరచిన గడువులోగా పనులు పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడానికి ఏ మాత్రం వెనకాడబోమని హెచ్చరించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, అలాగే ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన కాళోజీ జన్మదిన సందర్భంగా కాళోజీ కళాక్షేత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభిస్తారని అప్పటివరకు పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. నర్సంపేటలోని మెడికల్ కాలేజీ కార్యకలాపాలు ఈ ఏడాది నుంచి ప్రారంభించడానికి ఉన్న సాధ్యసాధ్యాలను పరిశీలించాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా చొంగ్తు ని ఆదేశించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కాజీపేట్ అయోధ్యాపురం ఆర్ఓబీ నిర్మాణ పనుల ఆలస్యంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏండ్లు గడిచినా ఇంకా డ్రాయింగ్ ల దగ్గరే ఉండడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వరంగల్ నగరం వరద ముప్పుకి గురి కాకుండా, వరద నీరు సాఫీగా వెళ్లడానికి నాలాలను విస్తరించాలని ఇందుకోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బలోపేతం చేయాలని ఇందుకు అవసరమైన సిబ్బందిని రెవెన్యూ శాఖ నుండి సమకూరుస్తామని తెలిపారు. నాలాలు, చెరువులు ఆక్రమణకు గురి కావడం వల్లే తరచూ వరంగల్ నగరం వరద ముప్పుకు గురవుతుందన్నారు.

# రాష్టానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోండి

(మొదటి తరువాయి)
మరమ్మతులు, పట్టణ, గ్రామీణ పేదల ఇళ్లు, జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేశారు. దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. ఈనెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ రాష్ట్ర అవసరాలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా, రాష్ట్ర పునర్‌నిర్మాణానికి అవసరమైన సహకారంపై చర్చించారు. గత ప్రభుత్వం విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. ప్రధానితో సమావేశానికి ముందు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసిన సీఎం.. ఆ తర్వాత మరికొందరు మంత్రులను కలిసి వినతులు సమర్పించారు. కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్‌రెడ్డితో పాటు పలువురు ఎంపీలు చంద్రబాబు వెంట ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సుమారు అరగంట పాటు సమావేశం జరిగింది. ఏపీకి సంబంధించిన పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు తెలుస్తోంది. పోలవరం,అమరావతి నిర్మాణానికి కేంద్ర నుంచి ఆర్థిక సాయాన్ని అందించాలని బాబు కోరినట్లు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆయనకు వివరించారు. విభజన హామీల అమలుతో పాటు పోలవరం నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, ప్రాజెక్టుల మంజూరుపై చర్చించారు. అలాగే, కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, పారిశ్రామిక రంగాలకు రాయితీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. దాదాపు అరగంట పాటు సాగిన సమావేశంలో చంద్రబాబు డిమాండ్లపై ప్రధాని సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. అంతకు ముందు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో భేటీ అయిన చంద్రబాబు.. వివిధ అంశాలపై మాట్లాడారు. మధ్యాహ్నం కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశం అయ్యారు. సాయంత్రం కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, హర్దీప్ సింగ్ పురీతో భేటీ అవుతారు. ఇదిలావుంటే సీఎం చంద్రబాబు శుక్రవారం ఉదయం 9 గంటలకు నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం, ఉదయం 10 గంటలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉదయం 10:45 గంటలకు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, మధ్యాహ్నం 12:30 గంటలకు కేంద్ర మంత్రి అథవాలేతో భేటీ అవుతారు.

# నీట్ పరీక్షను రద్దు చేయొద్దు




(మొదటి తరువాయి)
చేపట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా 56 మంది నీట్ ర్యాంకర్లు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నీట్ పరీక్షను రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏను ఆదేశించాలని కోరారు. నీట్ వ్యవహారంపై ఇప్పటివరకు 26 పిటిషన్లు దాఖలు కాగా.. వీటన్నింటినీ జులై 8న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది. పరీక్ష రద్దు చేయడం అనేది నిజాయతీగా, కష్టపడి చదివే విద్యార్థులకు ఎంతో నష్టం చేస్తుంది. విద్యాహక్కు ఉల్లంఘనకూ దారితీస్తుంది. అందుకే నీట్-యూజీని రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏకు ఆదేశాలివ్వాలని గుజరాత్‌కు చెందిన సిద్దార్థ్ కోమల్ సింగ్లాతోపాటు మరో 55 మంది విద్యార్థులు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీంతోపాటు మే 5న నిర్వహించిన పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దు చేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, నీట్‌ను రద్దు చేయడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు వంటి అంశాలపై సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం జులై 8న విచారించనుంది.

# ప్రధాని మోడీ రష్యా పర్యటన ఖరారు

(మొదటి తరువాయి)
దండయాత్ర తర్వాత మాస్కోను సందర్శించనుండటం ఇదే మొదటిసారి. అదేవిధంగా.. భారత ప్రధాని ఆస్ట్రియాకు వెళ్లడం 41 ఏళ్లలో ఇదే ప్రథమం. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఈ నెల 8, 9వ తేదీల్లో ఆ దేశంలో పర్యటించనున్నారు. 22వ భారత్- రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఇరుదేశాల మధ్య సంబంధాలను నేతలిద్దరూ సమీక్షిస్తారు. ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై చర్చలు జరుపుతారు. అనంతరం ఆస్ట్రియాను సందర్శించనున్నారు. స్థానిక నేతలతో సమావేశమవుతారు. అక్కడి వ్యాపార ప్రముఖులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మాస్కో, వియన్నాల్లోని ప్రవాస భారతీయులతోనూ సంభాషిస్తారు‘ అని విదేశాంగశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధాని మోదీ ఇంతకు మునుపు 2019లో రష్యాలో జరిగిన ఆర్థిక సదస్సుకు హాజరయ్యారు. వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా ఇప్పటివరకు రష్యా, భారత్‌ల నడుమ 21 సార్లు వార్షిక భేటీలు జరిగాయి. చివరిసారిగా 2021 డిసెంబరులో దిల్లీ వేదికగా పుతిన్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. మూడేళ్ల విరామం అనంతరం 22వ వార్షిక సమావేశం జరగనుంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముగించే విషయాన్ని కూడా పుతిన్‌తో మోదీ చర్చించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

# తెలంగాణ ఫలితాలతో మహా రైతుల బాధ

(మొదటి తరువాయి)
అనతికాలంలోనే ఆదర్శంగా పాలన అందించిందని.. విద్యుత్, సాగు, తాగునీరు, వ్యవసాయం తదితర రంగాల్లో భారాస ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణ దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా కొనసాగిందని పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ ప్రగతిని చూసి మహారాష్ట్ర వంటి పక్క రాష్ట్రాల ప్రజలు తమకూ కేసీఆర్ పాలన కావాలని కోరుకున్నారని తెలిపారు. కేసీఆర్ పాలన లేకపోవడం వల్ల తెలంగాణ రైతుల కంటే మహారాష్ట్రతో పాటు దేశ రైతాంగమే తీవ్రంగా నష్టపోయిందని ఇటీవల తనను కలిసిన మహారాష్ట్ర నేతలు అన్నారని భారాస అధినేత వివరించారు. భారాస ఓటమితో రైతురాజ్యాన్ని అందించగల కేసీఆర్ దార్శనిక నాయకత్వాన్ని దేశం కోల్పోయిందని వారు బాధపడ్డారని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణ అనతికాలంలోనే దేశానికి ఆదర్శంగా పాలనను అందించిందని అన్నారు. విద్యుత్, సాగునీరు, వ్యవసాయ తదితర రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణ దేశ చరిత్రలోనే ముందెన్నడూ లేని విధంగా కొనసాగిందని పేర్కొన్నారు. అన్నివర్గాలను కడుపులోపెట్టుకొని తెలంగాణను సకలం బాగుచేస్తున్న కేసీఆర్ పాలన పోతదనుకోలేదని, జరిగిన పొరపాటుకు తెలంగాణ సమాజం బాధపడుతున్నదని కార్యకర్తలు, అభిమానులు పేర్కొన్నారు. తిరిగి కేసీఆర్ ముఖమంత్రి కావాలని, జై సీఎం.. జై కేసీఆర్.. జై తెలంగాణ నినాదాలతో తమ మద్దతు ప్రకటించారు. కేసీఆర్ పాలన లేకపోవడంతో తెలంగాణ రైతుల కంటే మహారాష్ట్రతోపాటు దేశ రైతాంగమే తీవ్రంగా నష్టపోయిందని ఇటీవల తనను కలిసిన మహారాష్ట్ర నేతలు అన్నారని చెప్పారు.

# తెలంగాణలో మళ్లీ రైతుల ఆత్మహత్యలు

(మొదటి తరువాయి)
అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేకపోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఈ మేరకు హరీశ్‌రావు ట్వీట్ చేశారు. ఖమ్మం జిల్లాలో మొన్న ఒక రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయాడు. తన సమస్యకు పరిష్కారం చూపడం లేదనే ఆవేదనతో నిన్నసీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే మరో రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ రెండు ఘటనలు మరువక ముందే నేడు ఖమ్మం జిల్లాలోని కారేపల్లి మండలం ఆలియా తండాలో మరో రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు వదిలేందుకు సిద్ధమయ్యారు. రైతుల ఆత్మహత్యలు నివారించేందుకు, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించకపోవడం బాధాకరం. ప్రభుత్వానికి పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ, పట్టెడన్నం పెట్టే రైతుల సంక్షేమం పట్ల లేదు. పురుగుల మందే రైతన్నలకు పెరుగన్నం అయ్యే దుర్భర పరిస్థితులను ఏడు నెలల కాంగ్రెస్ పాలన మళ్లీ తీసుకువచ్చింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని, రైతుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు

## -హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

తరంగాలు-హైదరాబాద్
తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గురువారం నుంచి శనివారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదివారం, సోమవారాల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. అలాగే, పలుచోట్ల ఉరుములు, మెరుపులు, 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. సోమవారం మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, జనగాం జిల్లాలో భారీ వానలు కురుస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలుపడుతాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

**-రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** భవిష్యత్ తరాలకు మంచి చేయాలంటే, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం సత్తుపల్లి మండలం గొల్లగూడెం లో వన మహోత్సవం లో భాగంగా రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. అటవీశాఖచే గొల్లగూడెం లోని అటవీ భూమిలో 33320 మొక్కలు నాటే కార్యక్రమం మంత్రులు చేపట్టారు. అనంతరం అటవీశాఖచే ఏర్పాటు చేసిన అటవీ ఉత్పత్తుల స్టాల్, ఫోటో ప్రదర్శనను మంత్రులు తిలకించారు. అనంతరం మంత్రులు సత్తుపల్లి లోని జలగం వెంగళరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల చేరుకొని, వనమహోత్సవం పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి మాట్లాడుతూ, మనిషి మనుగడ కు పచ్చదనం ఎంతో ముఖ్యమని అన్నారు. ఆరోగ్యంగా పూర్వం వందేళ్లు బ్రతికారంటే దానికి చెట్లే కారణమన్నారు. మొక్క నుండి చెట్టు వరకు మనిషికి ఎంతో అవసరమైనదని ఆయన తెలిపారు. పచ్చదనం గొప్పతనం ప్రతిఒక్కరికి తెలియాలన్నారు. పచ్చదనం లోకి వెళ్తే, ఒత్తిడికి దూరమై ప్రశాంతత చేకూరుతుందన్నారు. మొక్క నుండి చెట్టుకు ఎదగాలంటే ఎంతో శ్రమ అవసరమని, అదే చెట్టును నరకాలంటే ఒక్క క్షణం చాలని అన్నారు. పచ్చని చెట్లను పెంచితే తప్ప, మనిషికి మనుగడ లేదని మంత్రి అన్నారు. ఒక్కో వ్యక్తి ఒక మొక్క నాటి, సంరక్షించాలని, వారు పది మందికి మొక్కలు నాటాలనే సంకల్పం కల్పిస్తే, వన మహోత్సవం విజయవంతం అవుతుందని అన్నారు. గడచిన 20 సంవత్సరాలుగా ఆశ ఫౌండేషన్ పేరుతో చేపడుతున్న స్వచ్ఛంద కార్యక్రమాలు అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని, అన్ని కులాలు, మతాల సమతుల్యత పాటిస్తూ అభివృద్ధిపథంలో పయనిస్తోందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, మనం ఆరోగ్యంగా ఉండాలి, సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు పెంచాలన్నారు. ఇండ్లు, అభివృద్ధి పనులకు పెద్ద పెద్ద వృక్షాలు తొలగిస్తున్నామని, చల్లని నీడనిచ్చే చెట్లు కనుమరుగు అవుతున్నాయని అన్నారు. 1959 లో కేంద్రమంత్రి కెఎం. మున్షి వనమహోత్సవానికి నాంది పలికారని, ఇప్పుడు మనకు వజ్రోత్సవ వన మహోత్సవ కార్యక్రమమని ఆమె అన్నారు. రాష్ట్రంలో 20 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం పెట్టుకొని, ప్రతి జిల్లాకు ఒక లక్ష్యం పెట్టినట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలో 14 వేల నర్సరీల్లో 22 కోట్ల మొక్కలను సిద్ధం చేశామన్నారు. ప్రతి శాఖకు లక్ష్యం మేరకు మొక్కలు నాటుటకు ఏర్పాట్లు చేశామన్నారు. మొక్కను నాటి, సంరక్షిస్తే జీవితకాలం ఆక్సిజన్ తోపాటు, పండ్లు, ఫలాలు అందిస్తామన్నారు. ఇండ్లలో అడిగిన మొక్కను ఇవ్వడానికి చర్యలు తీసుకున్నామన్నారు. గతంలో ఇంటిముందు మల్లె, జాజి పూల పందిల్లు ఉండేవని, వాకిట్లో ముగ్గులు వేసేవారని,పండుగ వచ్చిందంటే పల్లెల్లో శోభ వచ్చేదని, ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని అన్నారు. మన ఇల్లు ఒక్కటే బాగుంటే సరిపోదని, సమాజం, గ్రామం బాగుండాలని అన్నారు. ప్రజలను పెద్దఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. అంగన్వాడీ, ఆశాలు, అటవీశాఖ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపి, గ్రామ గ్రామాన మొక్కలు నాటాలని అన్నారు. అడవుల్లో ఉన్న కోతులు బయటకు రాకుండా, అడవుల్లోపల ఫలాలను ఇచ్చే మొక్కలు నాటాలని, వీటితో కోతులు బయటకు రాకుండా ఉండడంతో పాటు, గిరిజనులకు లబ్ది చేకూరుతుందని మంత్రి అన్నారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గాలన్నా, పర్యావరణ పరిరక్షణ జరగాలన్న మొక్కలు పెంచడం ఒక్కటే మార్గమని ఆమె అన్నారు. పిల్లలు పెరిగితే ఎంత ఆనందం ఉంటుందో, మొక్కలు పెరిగితే అంతే ఆనందంగా ఉంటుందన్నారు. మొక్కలను కాపాడాలని, సమాజాన్ని, సొసైటీని కాపాడుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంతమని, వాతావరణ కాలుష్యం ఎంతో ఉంటుందని అన్నారు. గ్లోబల్ వార్మింగ్ పెరిగితే వర్షాలు పడవని, పంటలు పండక, ఆహార కొరత ఏర్పడుతుందని అన్నారు. మొక్కలు పెంచితేనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని అన్నారు. ప్రతిఒక్కరు ఒక మొక్క నాటాలని, నాటిన మొక్కను సంరక్షించాలని అన్నారు. మొక్కలు పెంచడం పిల్లలకు చిన్నతనం నుండే అలవాటు చేయాలన్నారు. వన మహోత్సవం కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, ఇది ప్రతిఒక్కరి కార్యక్రమమని అన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు ఏ సందర్భమైనా మొక్క నాటాలన్నారు. వనాలు పెంచాలని, ఉన్న వనాలను కాపాడుకోవాలని ఆమె తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి మొక్కలు నాటుతున్నట్లు ఆమె అన్నారు. కోనసీమ పచ్చదనానికి ఎంతగా ప్రాముఖ్యత పొందిందో, తెలంగాణా కోనసీమలా అంతే ప్రాముఖ్యత పొందాలన్నారు.

అంతకుముందు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులకు కళాశాల, పాఠశాలల విద్యార్థులు జాతీయపతాకం చేతబూని స్వాగతం పలికారు. ఎన్ సిసి విద్యార్థులు స్వాగతం పలుకగా, కొమ్ముడోలు కళాకారులు నృత్యంతో అలరించారు. పచ్చ పచ్చని పల్లె పాటకు పాఠశాల విద్యార్థినులు వేసిన నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది. అనంతరం వనమహోత్సవం పై అవగాహనకు చేపట్టిన ర్యాలీని మంత్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, సైన్స్, టెక్నాలజీ శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శి అహ్మద్ నదీమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, కొత్తగూడెం సర్కిల్ ముఖ్య అటవీ సంరక్షణ అధికారి డి. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, సత్తుపల్లి బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, సత్తుపల్లి మునిసిపల్ చైర్మన్ కె. మహేష్, ప్రకృతి కవి జయరాజ్,మట్టా దయానంద్, ముచ్చా విజయ్ బాబు, అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి లో విద్యాసంస్థల బంద్ విజయవంతం




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి :** నీట్ సమస్యపై నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నరేంద్ర మోడీ సారధ్యంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి లో విద్యాసంస్థలను బంద్ చేశారు.. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ పై సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానం చేయాలి ఎన్ ఈ పి రద్దు చేయడం తో పాటు విద్యారంగంలో కాషాయీకరణ మతోన్మాద విధానాలకు తొలగించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,ఏ ఐ ఏస్ ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్.నాగుల్ మీరా,ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు హారీష్,భీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ముత్తనరపు కిషోర్,యూత్ కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు,ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు షేక్.ఉస్మాన్,నవీన్,దీపక్, సన్నీ, వేణు,యశ్వంత్,సాయి, అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి:** రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వు కాశి నాథం, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పోగులకొండ వేణు, కో ఆప్షన్ మెంబెర్ ఆశ్రఫ్ పాషా,రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందు రామ్, మాజీ సర్పంచ్ బొడ్డు రంగయ్య,యూత్ నాయకులు చిల్వేర్ సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని అధికారులకు 43 వ వార్డు కాలనీవాసుల వినతి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పట్టణంలోని 43వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆ వార్డ్ కాలనీవాసులు గురువారం ప్రజావాణి ద్వారా అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. వార్డులో ఉన్న ప్రధాన మురికి కాలువలో చెత్తాచెదారం నిండి ఉండడంతో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుత వాన కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వెంటనే సీల్ట్ తీయాలని పేర్కొన్నారు. డిఎస్ హోమ్ నీడ్స్ నుంచి ఉస్మానియా మసీద్ చివరి వరకు గుంతల మయంగా ఉన్న ప్రధాన రోడ్డును వెంటనే వేయాలని కోరారు అదేవిధంగా ఆయా వీధులలో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీలను, సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలని కోరారు. వార్డులో సింగల్ ఫేస్ వల్ల నిరంతరం విద్యుత్ కోత వస్తుందని, ప్రతిరోజు కరెంట్ కట్ అవుతుందని దీనివల్ల కానీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వార్డులో త్రీఫేస్ కరెంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాతబడిపోయిన విద్యుత్ స్తంభాలు విద్యుత్ వైర్లు ఈదురు గాలుల కారణంగా తెగిపోయి రోడ్డుపై పడుతున్నాయని దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే స్తంభాలు విద్యుత్ వైర్లను మార్చాలని కోరారు. స్పందించిన అధికారులు తక్షణమే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఎండి ఆయూబ్, వీరాచారి, జూకంటి హరిబాబు,అంజద్ వదూద్, చారి, అజ్గర్ భాయ్, ఎండి అన్వర్, ఎండి షఫీ, ఎండి అలీఖాన్, మన్సూర్ తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి






**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** వర్షాలతో ఆస్తి, ప్రాణ నష్టం, సీజనల్ వ్యాధుల నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిఓ లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల, మునిసిపాలిటీ స్థాయిలో వారి వారి పరిధిలో ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉన్న వారిని ముందురోజు సురక్షిత ప్రాంతానికి చేర్చాలని, ఇందుకు ప్రతి గ్రామంలో ఒక భవనాన్ని గుర్తించి సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి మురికికాల్వను ప్రారంభం నుండి తుది వరకు పరిశీలించి, పడ్డ వర్షం నీళ్లు బయటకు వెళ్తుందా లేదాని చూడాలని, ప్రతి మురికికాల్వకు డిసిల్టింగ్ చేసి, ఎక్కడా నీరు ఆగకుండా వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విపత్తు సంభవిస్తే, ప్రతి వార్డు, గ్రామ స్థాయిలో ఒక బాధ్యత గల అధికారిని కేటాయించి,ఆ అధికారి ఫోన్ నెంబర్ ఆ గ్రామంలో విస్తృత ప్రచారం కల్పించాలని,అధికారులు ఇట్టి విషయమై పర్యవేక్షణ చేయాలని అన్నారు. సమస్యలు వచ్చినప్పుడు మందుల రవాణాకు ఇబ్బందులు కలుగుతాయని, ఇట్టివి జరగకుండా ముందస్తుగా ప్రతి వార్డు, గ్రామ పంచాయతీలో ఒక భవనాన్ని గుర్తించి మందులు స్టాక్ లో ఉంచాలన్నారు. నీటి నిల్వలు ఉండడంతో దోమలు, అపరిశుభ్రత దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా, ప్రతి డ్రెయిన్ ను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ ని తొలగించడం, బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ఫీవర్ సర్వే చేయాలని, వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని తెలిపారు. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయాలన్నారు. డ్రై డే ను పకడ్బందీగా చేపట్టాలని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు పక్కాగా చేయాలని అన్నారు. గ్రామాల్లో విఓ లతో సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలపై అవగాహన కల్పించాలని, ఇట్టి సమావేశాల్లో వైద్యాధికారులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సురక్షిత త్రాగునీరు అందేలా చూడాలని, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల క్లినింగ్, క్లోరినేషన్ క్రమం తప్పకుండా చేపట్టాలని, మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీల నియంత్రణ వెంట వెంటనే చేపట్టాలని తెలిపారు. నిల్వ నీటిలో దోమలు అభివృద్ధి చెందుతాయని, వీటిని అరికట్టుటకు ఆయిల్ బాల్స్ సిద్ధం చేసుకోవాలని, దోమల వ్యాప్తి చెందకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ సర్వే ఈ నెల 10 లోగా పూర్తిచేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు సమన్వయంతో అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్.వినోద్, డిపిఓ హరికిషన్, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. సైదులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**తరంగాలు/పరకాల:**



పరకాల నూతన సీఐ గా భాద్యతలు తీసుకున్న వద్లురి క్రాంతికుమార్ ను కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ క్రాంతికుమార్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, కార్యదర్శి డాక్టర్. మలహాల్ రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పర్నెం తిరుపతి రెడ్డి, నాయకులు పెండ్యాల విక్రమ్ రెడ్డి, పరకాల టౌన్ నాయకులు మడికొండ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో గొల్లకురుమలు ఉద్యమించాలి

**-జీఎంపీఎస్ ఐనవోలు ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు**

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో గొల్లకురుమలు ఉద్యమించాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం ఐనవోలు మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు పిలుపునిచ్చారు. గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సంఘం అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నల్లబెట్ట చిన్న రాజు మాట్లాడుతూ సామాన్య గొర్రెల కాపరుల కుటుంబంలో పుట్టిన కొమురయ్య భూమి,భుక్తికోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటంలో అమరుడై ఎంతో మందికి దిక్సూచి అయ్యాడన్నారు.ప్రపంచంలో అనేక



దేశాలలో ఆయన చరిత్రను చదువుతున్నారని ,మన ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి నేటి తరానికి అందించాలన్నారు.గొల్లకురుమల సంక్షేమానికి ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకాన్ని అవినీతి సాకుతో పక్కకు పెట్టాలని చూడడం సరైంది కాదన్నారు. 80వేల మంది ఒక్కొక్కరు 43750 రూపాయల చొప్పున డి.డి.లు తీసి రెండేండ్లుగా వేచి చూస్తున్నారు. వారి డబ్బులు వారిని వెనక్కి తీసకోవాలని కొన్ని జిల్లాల కలెక్టర్లు ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. అవినీతికి ఆస్కారం లేకుండా నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. మేతకోసం భూములు, ఇన్సూరెన్స్, జీవాలకు వైద్యం, గొర్రెల కాపరులకు 1 లక్ష ఎక్స్ గ్రేషియా, తదితర సమస్యలపై భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలం అధ్యక్ష, కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు, చిగుర్ల చేరాలు, ముడిక కుమార్ స్వామి, రాజారపు నిఖిల్, రాజారపు రాజు ,నక్క కొమురయ్య, రాజారపు పరుశు రాములు,తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్యకు ఘన నివాళి

**-ఖమ్మం టిఆర్ఎస్ నాయకులు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద వున్న దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగర బిఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పగడాల మాట్లాడుతూ కొమరయ్య 1927 ఏప్రిల్ 3న తెలంగాణ రాష్ట్రం, జనగామ జిల్లా, దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో సాధారణ గొర్రెల పెంపకందార్ల కుటుంబంలో జన్మించాడు. తెలంగాణ రైతాంగ పోరాటంలో నిజాం నిరంకుశత్వాన్ని ఎదురించి తుపాకి తూటాలకు నేలరాలిన అరుణతార, తెలంగాణ సాయుధ పోరాటంలో చెరగని ముద్రవేసుకున్నారూ దొడ్డి కొమురయ్య. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతి (ఏప్రిల్ 3),



వర్ధంతి (జూలై 4)లను అధికారికంగా నిర్వహించడానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చెంద్రశేఖర్ రావు ఆనాటి తెలంగాణ ప్రభుత్వం 2023 ఏప్రిల్ 2న ఉత్తర్వులు జారీ చేసింది.[3] 2023 ఏప్రిల్ 3న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. ఖమ్మం నియోజక వర్గంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బీసీల అభ్యున్నతికోసం ఆత్మగౌరవంతో తలెత్తుకొని తిరిగే విదంగా బీసీ భవన్ నిర్మించారు దానికి చిన్న చిన్న పనులు పెండింగులో వున్నందున ఓపినింగ్ చేయలేకపోయారు ఏదిఏమైనా ప్రస్తుత శాసనసభ్యులు మంత్రి తుమ్మల వెంటనే వాటిని పూర్తిచేసి బీసీ బిడ్డలకు అంకితం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ అధ్యక్షులు కూరాకుల నాగభూషణం యాదవ్,బిచ్చలా తిరుమలరావు,వలరాజు ,కన్నం ప్రసన్న ,అమరాగాని వెంకన్న ,నగర ప్రచార కార్యదర్శి బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి సభినా,నిరోషా,చిన్నం మల్లేశం ఉస్మాన్,మలుసురు ,నాగేశ్వరావు,నాగరాజు,బాల్దె నాగేశ్వరావు,శివ,మరియ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులునియంత్రించాలి

**-తెలంగాణ బి.సి. సంఘం మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు సిద్ధం రాజు**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



ప్రైవేట్ పాఠశాలల్లో అధిక పీజులు నియంత్రించాలని తెలంగాణ బి.సి. సంఘం పట్టణ అధ్యక్షుడు సిద్ధం రాజు అన్నారు. మాట్లాడుతూ పాఠశాలాల యాజమాన్యం విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తింపు లేని పాఠశాలలను వెంటనే రద్దు చేయాలని, అదేవిధంగా అనుభవం లేని టీచర్లను గుర్తించి తొలగించాలని స్థానిక ఎం ఈ ఓ ని కోరుతున్నాము.

# దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

నాడు తెలంగాణ ప్రాంతంలోభూస్వాముల నైజాం రజాకార్ల కబంద హస్తాల కింద నలుగుతున్న ప్రజలను చైతన్యం చేసి ప్రజా పోరాటంలోఅమరుడైన దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిఅన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశంతో కలిసి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ 1946 జూలై 4వ తేదీన నాటి వరంగల్ జిల్లా పరిధిలోని జనగామ తాలూకా కడవెండి గ్రామంలోభూస్వాములు రజాకార్ల దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నాడు అమలవుతున్న వెట్టిచాకిరి కి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో ముందు భాగాన నిలిచిన దొడ్డి కొమరయ్య తుపాకీ తూటాలకు గురై అమరుడుఅయ్యాడన్నారు నాడు తెలంగాణ ప్రాంతంలో విసునూరురామచంద్రారెడ్డి,జానకమ్మ, బాబు దొర లాంటి భూస్వాములు ఆ ప్రాంతంలో ప్రజలచేత వెట్టి చేయిస్తూ ప్రజలపై అనేక భారాలు వేస్తున్న సందర్భంలోకమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన సంఘంలో సభ్యుడుగా చేరిన యువకుడైన దొడ్డి కొమరయ్య వారి దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగాపోరాడుతున్న క్రమంలో తుపాకీ తూటాలకు లోనై మరణించారని ఆయన స్ఫూర్తితో నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై పోరాడవలసిన అవసరం నేటితరం యువతపై ఉందని ఆయన స్ఫూర్తితో మరిన్నిప్రజాపోరాటాలకు సిద్ధం కావాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి,నాయకులు రాధారపుమల్లేశం,కొమ్ముస్వామి,వేములనాగరాజు,మొగిలిపాకయాదయ్య,నరసిం హ,శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

**-నీట్ పేపర్ లీకేజ్ పై సుప్రీంకోర్టు జడ్జితో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలి.**

**-వలిగొండ మండల వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం.**

**-ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్ వలిగొండ మండల కమిటీలు**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో గురువారం దేశవ్యాప్త విద్యా సంస్థల బందులో భాగంగా వలిగొండ మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాలలో ఎస్ఎఫ్ఐ బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెల్లంకి మహేష్




మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మెడికల్ విద్యార్థుల నిర్వహించే ప్రవేశ పరీక్షలలో జరిగినఅవకతోకలనుల నిరసిస్తూ జాతీయ పరీక్షల సమగ్రతలను కాపాడాలని అన్నారు కేంద్ర రాష్ట్ర విద్యా సంస్థలలో ఎన్డీఏ ను రద్దు చేయాలని నేటి యూజీసీ నెట్ టిఆర్ఎస్ కంబైన్డ్ నెట్ ఒకటోగులపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి జాతీయ పరీక్షల సమగ్రత కృషి చేయాలని కాపాడాలని ఉమ్మడి జాబితాలోని అంశమైన విద్యా పై రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను లాగేసుకొని విద్య పూర్తి నియంత్రణ కోసం యత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించాలని అన్నారు,మరియు నూతనజాతీయవిద్యావిధానాన్ని రద్దు చేయాలనిదేశంలోపాఠశాలల,మూసివేతను,విరమించు కోవాలన్నారు. ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీకి నియంత్రణ చట్టం తెచ్చి,అధిక ఫీజులను నియంత్రణ చేయాలని విద్యారంగ పరిరక్షణకై తీసుకున్న కార్యాచరణలో ప్రభుత్వ,ప్రైవేటు విద్యా సంస్థలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేయడంజరిగింది. బందులోభాగంగాపులిగిల్ల,గోకారం, అరూరు,సంగెం గ్రామాలలో ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎండి ఫర్దిన్ పట్టణ అధ్యక్షులు మైసోల్లనరేందర్,మండల సహాయ కార్యదర్శి వేములకొండ వంశీ చెరుక సుదర్శన్ యాసోబు ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ బైకాని గణేష్, ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు మేడి దేవేందర్,సంగి కృష్ణ అనిల్ రెడ్డి,మహేష్, మణికంఠ,యేషప్, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

**-ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి**

**తరంగాలు/తొర్రూరు:**

తొర్రూర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం తొర్రూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. చైర్మన్ రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎక్స్ అఫీషియో మెంబర్,పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వార్డుల వారిగా అభివృద్ధి పనులపై పాలకమండలితో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే వార్డులలో 62 కోట్లతో పనులు ప్రారంభమయ్యాయని మున్సిపాలిటీ నిధులను ప్రజలకు అవసరమయ్యే



రీతిలో ఖర్చు అయ్యేవిధంగా ప్రతి ఒక్క కౌన్సిలర్ కృషి చేయాలన్నారు. సిబ్బంది కూడా తక్కువగా ఉండటం వల్ల శానిటేషన్ సిబ్బందిని పెంచుటకు గవర్నమెంట్ కు సిఫార్సు చేస్తానన్నారు. రానున్న రోజుల్లో తొర్రూర్ ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రోజు రోజుకు తొర్రూరు పట్టణ అభివృద్ధి చెందుతున్నందున మాస్టర్ ప్లాన్ రెడీ చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారికి ఆదేశించారు. మున్సిపాలిటీల్లో అధికారులక కొరత ఉన్నందున గవర్నమెంట్ కు సిఫారసు చెసి రెగ్యులర్ అధికారులను నియమించుటకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ రంజిత్, కౌన్సిలర్లు భూసాని రాము, తునం రోజా,తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా జంపా,దారావత్ సునీతజైసింగ్, నరుకుటి గజానంద్. దొంగరి రేవతి శంకర్,కర్నె నాగజ్యోతి నాగరాజు,కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# పులిగిల్ల కేర్చిపల్లి బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

**-సిపిఎం పోరుబాటలో డిమాండ్**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల కేర్చిపల్లి గ్రామాల మధ్యన అధ్వానంగా మారిన మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్,చేశారు. గురువారం పులిగిల్ల గ్రామంలో సిపిఎం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో సర్వే నిర్వహించి అనంతరం అద్వానమైన బీటీ రోడ్డును పరిశీలించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం వేసిన బీటీ రోడ్డు గత ఐదు సంవత్సరాల నుండి గుంతల మయమైన ప్రభుత్వం స్థానిక మండల ప్రజా ప్రతినిధులు కనీస మరమ్మత్తులు చేయలేకపోయారని విమర్శించారు ఈ రోడ్డు ద్వారా నిత్యం గ్రామానికి చెందిన అనేక మంది రైతులు తమ వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు కొనసాగిస్తుంటారని అదేవిధంగా వేములకొండ ఆరూరు వెల్వర్తి లాంటి గ్రామాలకు చెందిన ప్రజలు జిల్లా కేంద్రమైన భువనగిరికి కలెక్టర్ కార్యాలయం తో పాటు వివిధ పనుల నిమిత్తం ప్రయాణం సాగిస్తారని ఈ రోడ్డు గుంతల మయం కావడంతో వారందరూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు వెంటనే బీటీ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి,సిపిఎం శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి,సహాయ కార్యదర్శిమారబోయిన నరసింహ,నాయకులు దొడ్డి బిక్షపతి,కొమ్మిడి సత్తిరెడ్డి,వరుకుప్పల యాదయ్య,వేముల చంద్రయ్య వడ్లకొండ శంకరయ్య వేముల ముత్తయ్య,వడ్డెమాని రవి,వేముల అమరెందర్,వనం యాదయ్య,సందేల లింగస్వామి,వేముల రాములు,వరికుప్పల నరసింహ,వేముల నాగరాజు,వేముల కృష్ణ,వేముల మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

## కొరటికల్ లో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్యక్షులు పల్లపు విజయ్ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు మహెూజ్వల శక్తి అని అన్నారు . అతను ప్రజల కోసం చేసిన సాయుధ పోరాటం గురించి ఎంత చెప్పిన తక్కువే అని అన్నారు . ఆనాడు బ్రిటీష్ సామ్రాజ్యాన్నే గడ గడలాడించిన వీర యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిన్నం ఏలెందర్ , అల్లూరి యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎం రాజారామ్





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా గురువారం రోజు బాధ్యతలు స్వీకరించిన జిల్లా మత్స్య శాఖ అధికారి ఎం రాజారామ్. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జులూరు పద్మావతి, సూపరింటెండెంట్ వెల్మినేటీ లోకేశ్వర్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ బోడిగే రమేష్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ నరేష్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ మరియు మండల పరిషత్ కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధించాలి

**-వర్ధంతి సభలో జూలకంటి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో దొడ్డి కొమురయ్య 75వ వర్ధంతి నిర్వహించారు కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భూమి,భుక్తి, విముక్తి కోసం ఆనాడు దొడ్డి కొమరయ్య విరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజులేని పోరాటాలు సాగించారని చెప్పారు. అనేక వర్గ పోరాటాలు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని తెలిపారు ఆయన చూపిన మార్గాన్ని నేటి యువత ఎంచుకొని ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు ముఖ్యంగా కమ్యూనిస్టు ఉద్యమంలో యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కోరారు. నిజాయితీతో ప్రజల సమస్యల కోసం పోరాడేది ఒకటే ఎర్రజెండా మాత్రమేనని ఆ ఎర్రజెండాను ఎత్తుకొని ప్రజా ఉద్యమాలను నడిపాల్సిన అవసరం యువతపై ఉందన్నారు. సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలతో అధికారులు, ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడీ మంగారెడ్డి, పరశురాములు, ఎండి అంజాద్,వీరాచారి, ఊర్మిల, రమేష్, పిల్లుట్ల సైదులు, పగిడోజు రామ్మూర్తి, హరిబాబు, బాబు నాయక్, వదూద్, చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)మండలంలోని డబల్ బెడ్ రూమ్ లలో సెప్టిక్ ట్యాంక్ ఏర్పాటు చేయాలి






**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో బహిర్భూమికి వసతులు లేవని వెంటనే సెప్టిక్ ట్యాంకర్ నిర్మాణం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .గురువారం రోజున ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న సమస్యలను సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా పర్యటించి అక్కడ నివాసం ఉంటున్న వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న మహిళలు బహిర్భూమికి వెళ్ళడం కోసం పాతకాలం పద్ధతులలో చెట్లు వెతుక్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం సెప్టిక్ ట్యాంకులు ఏర్పాటు చేయడం, డ్రైనేజీ నిర్మించడం కనీస బాధ్యతని అయినా ప్రభుత్వాలు విస్మరిచ్చాయని విమర్శించారు. కరెంట్ తీగలను ఇంటికి కిటికీలకు అనుకునే విధంగా సరియైన పద్ధతులు లేకుండా నిర్మాణం చేశారని ఫలితంగా వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉన్నదని తెలియజేశారు .ఇంటికి కిటికీల ఫ్రేమలున్నాయి తప్ప గ్లాస్ లు గానీ,చెక్కలు గాని లేవని రాత్రి వేళలో అన్నం ప్లేట్లలో పురుగులు నిండుతున్నాయని నివాసం వుంటున్నవారు ఇబ్బందుల పడుతున్నారని తెలియజేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. సిపిఎం పోరుబాట కార్యక్రమంలో మండల కార్యదర్శి వేముల బిక్షం ,మండల కమిటీ సభ్యులు చెర్కు మల్లేశం, గుండబోయిన స్వామి , తుమ్మల సత్య నారాయణ రెడ్డి, నాయకులు కందడి వెంకట్ రెడ్డి కమల్, రితీష్ ,డబల్ బెడ్ రూమ్ లలో నివాసం ఉంటున్న గర్దాసు లింగయ్య, లక్ష్మి ,మాంద్ర మహేందర్ ,సంతోష, రచ్చ రమేష్, భాగ్యమ్మ, కొంగర పరిసరాములు , వేముల నరసింహ, పుష్ప, అంగడి యాదగిరి , వేముల నరసింహ, భాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తొలి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఏనూతల వంశీకృష్ణ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనతికాలంలోనే అభివృద్ధి పథంలో తీసుకెళ్ళిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పది సంవత్సరాలు ఏకదాటిగా పరిపాలించి నేడు తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రిగాను ప్రజల హృదయాలలో నిలిచి పరిస్థోతుల ప్రభావం వలన మాజీ ముఖ్యమంత్రిగా మారిన కేసీఆర్ ని ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఆత్మకూరు(ఎం)మండల బిఆర్ఎస్వీ ఉపాధ్యక్షులు ఏనూతూల వంశీకృష్ణ మర్యాద పూర్వకంగా గురువారం రోజు కలవడం జరిగింది.

## దొడ్డి కొముర‌య్యకు ఘన నివాళులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మదనపల్లి గ్రామంలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా గురువారం రోజు ఆలేరు మండల కుర్మ సంఘం కమిటీ సభ్యులు దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరులు దొడ్డి కొమురయ్య పోరాటం మరువలేనిది అయన ఆశయాలను నిలబెట్టడానికి ఎల్లప్పుడూ మేము కృషి చేస్తాం అని తెలియజేసారు.

## బీర్ల ఐలయ్యకీ మంత్రి పదవి కోసం పాదయాత్ర



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీసీ నాయకుడు బీర్ల ఐలన్నకు మంత్రి పదవి ఇవ్వాలని ఆలేరు పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించిన యూత్ కాంగ్రెసు నాయకులు. వారు మాట్లాడుతూ బీర్ల ఎమ్మెల్యే కాకముందుకే బీర్ల ఫౌండేషన్ తో అనేక సేవా కార్యక్రమాలు చేసిన బీర్ల ఐలన్న. బీర్ల ఐలన్నకీ మంత్రి పదవి కోరుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలేరు పట్టణంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసుల భాస్కర్ ముదిరాజ్,బరియ శ్రీనివాస్, పరిష నరేష్, గంగాపురం ఉపేందర్, జావిద్,టింకు,చందు, రాజ్ కుమార్,కరుణాకర్,రాము, సంతోష్,ఇతరులు పాల్గొన్నారు.

## మరణించిన వారిమడ్ల సత్తయ్య కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట గ్రామంలో మరణించిన వారిమడ్ల సత్తయ్య కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ నరసమ్మ కేదారి గౌడ్ దంపతులు 5000 రూపాయలు ఆర్థిక సహయంగా ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు రమేష్ గౌడ్, సిద్ధులు, మధు, కనకరాజు, నాని, రాజు ,కనకయ్య, అంజయ్య, యాదయ్య, బాలరాజ్, శ్రీను, కనకయ్య, కుమార్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# ఎంపీపీ,ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు

**-ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** వేములపల్లి మండలంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, ఎంపీటీసీ ల పదవీకాలం ముగిసిన సందర్భంగా వారికి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ ముఖ్య అతిథిగా హాజరై ఎంపీపీ, ఎంపీటీసీ లకు సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ 5 సంవత్సరాల వారి పదవి కాలంలో మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు చేయడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేసిన నాయకులు వారు అని అన్నారు.. వారికి పదవి ఉన్నా లేకున్నా వారికి ఎప్పుడూ ఒక అన్నలా తోడుగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించిన ఆత్మకూరు(ఎం)కురుమ సంఘం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజు కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోరేబిక్షపతి, మాజీ అధ్యక్షులు కోరే బీరయ్య, మాజీఉపాధ్యక్షులు మజ్జిగ నరసయ్య, కురుమ సంఘం అధ్యక్షులు మజ్జిగ రాంబాబు,ఉపాధ్యక్షులు మజ్జిగ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బండ శివాజీ, కోశాధికారి కంబాలపల్లి మల్లయ్య,కార్యవర్గ సభ్యులు జట్ట చిరంజీవి, కురుమ కులస్తులు జిట్ట యాదగిరి, సోమయ్య, మల్లెల క్రాంతి, మజ్జి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్యకి ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా గురువారం రోజు రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దొడ్డికొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి కొమరయ్య ఆశయాలు నెరవేరడానికి తెలంగాణ ప్రభుత్వం కృషిమ చేస్తుందని తెలిపారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**- తహసీల్దార్ సూర్యనారాయణ.**



**పినపాక/తరంగాలు** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పినపాక తాసిల్దార్ సూర్యనారాయణ హెచ్చరించారు. గురువారంమండల పరిధిలోని గోపాల్రావుపేట, పినపాక, ఐలాపురం, జానంపేట ప్రాంతాల్లో కొంతమంది ప్రభుత్వ భూములు ఆక్రమించినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆ ప్రాంతాల్లో పర్యటించి ఆ భూములను పరిశీలించామని తాసిల్దార్ తెలిపారు అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ త్వరలోనే ఆ భూములను స్వాధీనం చేసుకొని ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలలు, సంక్షేమ పథకాల కోసం ఆ భూములను కేటాయిస్తామన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలకు రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలకృష్ణ, సర్వేయర్ నరేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ పాదయాత్ర చేపట్టిన ఖప్రాయిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామం గురువారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ ఖప్రాయిపల్లి నుండి యాదగిరిగుట్ట వరకు కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేపట్టిన ఖప్రాయిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో అయిన వారు పట్టించుకోని పరిస్థితులలో అన్ని తానై అధికారం లేకపోయినా తన బీర్ల ఫౌండేషన్ తరపునా గడప గడపకు నిత్యావసర సరుకులు, ఉచిత ఆంబులెన్స్ , గ్రామాలలో వాటర్ ఫిల్టర్ లు మొదలైన సౌకర్యాలు కల్పించిన గొప్ప మనసున్న బహుజన బడుగు బలహీన వర్గాల నాయకుడు ఆపద్భాంధవుడు బీర్ల అయిలయ్యకి అధిష్టానం మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ నేడు మా ఖప్రాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఖప్రాయిపల్లి నుండి యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి పాదాల చెంతకు పాదయాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, కట్టెకోల హన్మంతు గౌడ్, బాషబోయిన పాపయ్య, బండ అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పడాలని మైసమ్మ తల్లికి పూజలు చేసిన పుట్టగూడెం తండావాసులు



**తర్గంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా పుట్టగూడెం తండాలో పెద్దబావి మైసమ్మ తల్లికి వర్షాలు పడాలని రైతులు కలిసి అమ్మవారికి మేకపోతు అర్పణ చేస్తూ పూజలు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పూజారిగా మాలోతు రెడ్యానాయక్ ,గ్రామ పెద్దమనిషి భుక్య లచ్చునాయక్, గ్రామస్తులు విట్టల్ నాయక్, మూడవత్ లక్ష్మణ్ నాయక్, మాడోత్తు లక్ష్మణ్ నాయక్, మన్యా నాయక్ ,రాంజీ నాయక్, మంచ నాయక్, రమేష్ నాయక్, నరసింహ నాయక్, భంగి నాయక్, హీరాలాల్ నాయక్, చందు నాయక్, రతన్ నాయక్, మోహన్ రావుజ, బన్నీ, మిట్య నాయక్, అరుణ్ నాయక్ ,నవీన్ నాయక్, రవి నాయక్ పాల్గొన్నారు.

## జడ్పీ కార్యాలయంలో ప్రత్యేక మరమ్మతులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన జడ్పీ చైర్మన్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్తు ప్రత్యేక మరువత్తులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , వైస్ చైర్మన్ బీకు నాయక్ , భువనగిరి జడ్పీటీసీ బీరు మల్లయ్య , జిల్లా పరిషత్ సీఈవో ఎన్ శోభా రాణి , డిప్యూటీ సీఈఓ విష్ణువర్ధన్ రెడ్డి , కార్యాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలు కొనసాగించాలి

**-ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**



**తరంగాలు/తొర్రూరు:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, భూమి కోసం, భుక్తికోసం, జాతి విముక్తి కోసం, సాయుధ పోరాటం చేసి అమరుడైన తెలంగాణ ముద్దుబిడ్డ, దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు . గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా తొర్రురు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో భాగంగా కొందరి చేతిలో ఉన్న వేలాది ఎకరాల భూమిని వారి చేతిలో నుంచి విముక్తి కల్పించి పేదలకు పంచిన పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ,మండల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మహిళ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

## గ్రామీణ ఆర్ఎంపీ వైద్యులకు గుర్తింపు కోసం సిఫారసులా అంటు హేలనగా మాట్లాడిన డాక్టర్ దీనదయాల్ వాఖ్యలను వెనక్కి తీసుకోవాలి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కూరేళ్ల గ్రామంలో కాంగ్రెస్ నేత , అనుభవ గ్రామీణ వైద్యులు , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు , ఆర్ ఎం పి వైద్యులకు గుర్తింపు కోసం సిఫార్సులా అంటూ హేళనగా మాట్లాడిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ దీన దయాల్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఇలాంటి వ్యాఖ్యలను పత్రిక ముఖంగా ఖండిస్తున్నామని అన్నారు . గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని ప్రొఫెసర్ కోదండరామ్ సహకారంతో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని మర్యాద పూర్వకంగా కలిసి గ్రామీణ వైద్యులకు , ఆర్ ఎం పి లకు గుర్తింపు పత్రాలను ఇవ్వాలని మరియు రాష్ట్రంలో జరుగుతున్న తనిఖీలను , దాడులను ఆపాలని గ్రామీణ వైద్యులకు మద్దతుగా నిలిచిన కోదండరామ్ ని కూడా కించపరుస్తూ మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాని అన్నారు . గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి వారిని కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని , మంత్రులను , శాసన సభ్యులను , శాసన మండలి సభ్యులకు విజ్ఞప్తి చేశారు

## విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఓల్డ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జడ్.పి.హెచ్.ఎస్ అనంతరం వారి సహకారంతో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారి సౌజన్యంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఇతరత్రా ఏ అవసరాలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఖచ్చితంగా పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం డి. సలీమ్, అసోసియేషన్ అధ్యక్షులు పక్కిరు కొండల్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్ ,గ్రామ సెక్రెటరీ వెంకటేష్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఓరుగంటి రమేష్, పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటేష్, మరియు పాఠశాల చైర్మన్, మాజీ వార్డ్ మెంబర్స్ మరియు , విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలతో సమావేశమైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** గురువారం రాత్రి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్ హౌస్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలతో సమావేశం మైన తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్.జగదీశ్వర్ రెడ్డి,కల్వకుంట్ల తారక రామారావు,హరీష్ రావులతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్,పైళ్ళ శేఖర్ రెడ్డి, లింగయ్య, బాస్కర్ రావు,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల వేగవంతానికి ప్రజల సహకారం అవసరం

**– పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు**



**పినపాక/తరంగాలు** పినపాక మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల సహకారానికి ప్రజల సహకారం అవసరమని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. గురువారం పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో గృహ సముదాయాల యజమానులతో ఆయన ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వర్షం వచ్చినప్పుడు పోలీస్ స్టేషన్ లో నీరు చేరి ఆ నీరంతా డ్రైనేజీ వాటర్ తో కలిసి దోమలు వ్యాపిస్తున్నాయన్నారు. అనేకమంది జిల్లా కలెక్టర్ కు ఈ విషయం పైన ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్, డిపిఓ ఆదేశాల మేరకు తక్షణమే డ్రైనేజీ క్లీనింగ్ పనులను చేపట్టామని తెలిపారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో పని వేగవంతంగా కొనసాగడానికి ఖచ్చితంగా సహకారం అందించాలని కోరారు.డ్రైనేజీ వాటర్ నిల్వ ఉన్నట్లయితే కచ్చితంగా డ్రైనేజీ పై బిళ్ళలు తొలగించి శుభ్రం చేస్తామని తెలిపారు. ఒకటి రెండు రోజులు ఇబ్బందులు ఉన్న శాశ్వత పరిష్కార మార్గం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. డ్రైనేజీ పై ఆరు నుండి ఏడు అడుగుల మేర మట్టి పేరుకు పోయిందన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సెక్రటరీలు నిరంతరం కృషి చేస్తూ ఆ మట్టిని తొలగిస్తూ పంచాయతీ ట్రాక్టర్ ల సహకారంతో ఎప్పటికప్పుడు రహదారిపై అడ్డు లేకుండా తొలగిస్తున్నామని తెలిపారు. పలు గ్రామస్తులు క్రాస్ రోడ్ లో లైట్లు లేవని 10 సంవత్సరాలుగా గత పాలకులకు చెప్పిన ప్రయోజనం లేదని ఎంపీఓ కు తెలిపారు. వెంటనే స్పందించిన ఎంపీఓ సెక్రటరీని పిలిచి సాయంత్రం లోగా లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంపీ ఓ దృష్టికి తీసుకు వెళ్ళగానే పరిష్కరించిన ఆయనకు ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ వర్తక సంఘం సభ్యులు యజమానులు కృతజ్ఞతలు తెలిపారు. పక్షపాతం లేకుండా డ్రైనేజీ క్లీనింగ్ పనులు చేయాలని సూచించారు. కచ్చితంగా సహకారం అందిస్తామని ఎంపీఓ కు తెలియజేశారు. క్లీనింగ్ పనులలో గ్రామపంచాయతీ సిబ్బంది శ్రమ మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జైపాల్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## యాదగిరిగుట్టలో అక్రమంగా నిర్మించిన బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంను ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకోవాలి





**-యాదగిరిగుట్టలో కోమటిరెడ్డి వెంకట రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లను కలిసి విజ్ఞప్తి**

**-తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో అక్రమంగా నిర్మించిన బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంను ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకుని ఏదైనా ప్రభుత్వ కార్యాలయంకు ఉప యోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్న తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజాప్రతినిధుల పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రోడ్లు భవనాల సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డిలను కలిసి కోరారు. ఇట్టి విషయంపై యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంత్ కె జండిగే కి వ్రాత పూర్వకంగా పిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇట్టి ఫిర్యాదును యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ కు బదిలీ చేయగా అట్టి కార్యాలయంకు మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పినట్లు పేర్కొన్నారు. సంబంధిత విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారని వెంకటేష్ గౌడ్ తెలిపారు. అంతకు ముందు నేతలు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల పరిషత్తు కార్యాలయంలో ప్రజాప్రతినిధులకు వీడ్కోలు సన్మాన సభలో పాల్గొన్నారు.

## జెడ్పిటిసి,ఎంపీటీసీలను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





**తరంగాలు /సంగెం** ఐదు సంవత్సరాల పదవి కాలం ముగిసిన గీసుగొండ,సంగేమ్ మండలాలకు చెందిన జెడ్పిటిసిలు,ఎంపీటీసీలకు గురువారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని వారి నివాసంలో సన్మానించారు.గత ఐదు సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ఉంటూ,ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేస్తూ,గ్రామాల అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తూ, నిస్వార్థంగా సేవలు అందించిన ప్రజాప్రతినిధులను అభినందించారు.పదవులు శాశ్వతం కాదని,పదవి ఉన్న లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషిచేయాలని కోరారు.కోట్లాది సాధించుకున్న తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో,బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత పది సంవత్సరాల కాలంలో గ్రామాలు ఎనలేని అభివృద్ధి చెందాయని అందులో భాగస్వామ్యం కావడం ప్రజాప్రతినిధుల అదృష్టం అన్నారు.రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ,సంగెం మండలాల జెడ్పిటిసిలు,ఎంపిటిసిలు,కో ఆప్షన్ తదితరులు పాల్గొన్నారు.

## దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య

**-బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి.**

**- నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి :** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం బిసి సంక్షేమ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి పోరాటాన్ని చేసిన.ల్ మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చేది దొడ్డి కొమురయ్య పేరేనని ఆయన తెలిపారు.దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని చెప్పారు. వరంగల్ జిల్లాలోని సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆధ్యుదయ్యాడని అన్నారు .తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, బీసీ సంక్షేమ అధికారిని ఇందిర, జిల్లా ఉపాధి కల్పనాధికారి విజేత, పరిపాలన అధికారి గన్య, కురుమ సంఘ సభ్యులు సిహెచ్ సాయిలు, జి కిరణ్ కుమార్, కొల్లి సాయికుమార్, పోలే జగదీష్, కోటిలింగం, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు.




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నేత బిల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ సంవత్సరం దయాకర్ రావు పుట్టినరోజు సందర్భంగా డెఫ్ అండ్ డంబ్ పిల్లలకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి చెప్పారు. 6 సార్లు ఎంఎల్ఏగా, ఒకదఫా ఎంపీగా, మంత్రిగా ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. కార్యక్రమంలో రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పోగులకొండ వేణు, నేతలు ఉబ్బని సింహాద్రి, బిళ్ల ఉషశ్రీ, కుంట మధు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.**





**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి :** టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ లోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో నమోదు అయిన పిల్లల వివరాలు,గర్భిణీ స్త్రీల వివరాల రిజిస్టర్ ను తనిఖీ చేశారు. అంగన్వాడీ పిల్లలు వారి తల్లులు ,గర్భిణీ స్త్రీలతో మాట్లాడి వారికి ఇచ్చే పోషక ఆహారవివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పిల్లల బరువు,కొలతలు నమోదు రిజిస్టర్,స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. రిజిస్టర్లు నమోదైన పిల్లల బరువు కొలతలను స్వయంగా కలెక్టర్ బరువును తూచి సరిపోల్చారు. శ్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా నాణ్యమైన పోషక ఆహారం పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు,పాలిచ్చే తల్లులకు అందించే పోషకాహారం ,సేవలు బాగున్నాయని మహిళా శిశు సంక్షేమ అధికారి విజేతను, సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి, నీట్ విద్యా విధానంపై అవగాహన సదస్సు

**-ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్. కూర రామ్మోహన్ రెడ్డి (తెలంగాణ రాష్ట్రం మాజీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు)**




తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్లో ఐఐటి, నీట్ ,విద్యా విధానం పై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ కూర రామ్మోహన్ రెడ్డి (తెలంగాణ రాష్ట్రం మాజీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు)అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొట్టమొదటిసారిగా ఐఐటీ నీట్ శిక్షణ సంస్థ ప్రారంభించి మూడవ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంలో విజ్ఞాన్ హై స్కూల్ యాజమాన్యని అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు మ్యాథ్స్ , ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ బోధించి అధ్యాపకులను అభినందిస్తూ, విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడంలో మీ పాత్ర కీలకమైందని అన్నారు. మారుతున్న విద్యా విధానంలో భాగంగా విషయ పరిజ్ఞానంలో మెలికలను వివరిస్తూ ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను గమనించి, వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ప్రోత్సహించాలని అధ్యాపకులను కోరారు. ఈ సంస్థ అభివృద్ధి కోసం అన్నివేళలా సలహాలు సూచనలు అందించేందుకు తమ కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి ఈ అవగాహన సదస్సుకు విచ్చేసి అధ్యాపకులకు సలహాలు ,సూచనలు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ పగిడాల పురెందర్ రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్న కొత్త చట్టాలు

**-నూతన క్రిమినల్ చట్టాలను ఉపసంహరించుకోవాలి**
**-న్యాయవాదుల దీక్షకు మద్దతు తెలిపిన సిపిఐ**



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం: వ్యక్తిగత స్వేచ్ఛను హరించేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన చట్టాలు ఉన్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆరోపించారు. ప్రజల సమ్మతి లేకుండా పార్లమెంటులో చర్చ జరగకుండా అమల్లోకి తీసుకు వచ్చిన నూతన చట్టాలను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మం బార్ అసోసియేషన్లో నూతన చట్టాలను రద్దు చేయాలని జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు గురువారం సిపిఐ తరుపున సంఘీభావాన్ని న్యాయవాదుల పోరాటానికి మద్దతును తెలిపారు.ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ నూతన చట్టాలను తీసుకు వచ్చే ముందు విస్తృతంగా చర్చ జరగాల్సి ఉందని ఇటువంటిది జరగలేదని పార్లమెంటులో సైతం చర్చ జరగకుండానే ప్రజా వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. ఈ చట్టాలు స్వేచ్ఛను హరించడంతో పాటు సామాన్యులకు శాపాలుగా మారనున్నాయని ఈ స్థాయిలో చట్టాలను సవరించేటప్పుడు నూతన చట్టాలను అమలు చేసేటప్పుడు దేశ వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కలిగించేవిధంగా చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోరాటం అభినందనీయమని భారత కమ్యూనిస్టు పార్టీ న్యాయవాదుల పోరాటానికి మద్దతుగా నిలుస్తుందని ప్రసాద్ తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, ఐఎఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐఎఎల్ అధ్యక్షులు కె.సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లికొండ శరత్బాబు, సీనియర్ న్యాయవాదులు పట్టాభి, అమర్చంద్,ఉమామహేశ్వరరావు, జివి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

**-నీట్ విద్యార్థుల సమస్యపై ప్రధాని మోడీ స్పందించకపోవడం సిగ్గుచేటు**
**-ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్**



తరంగాలు/ జఫర్గఢ్: నీట్ పేపర్ లీకేజీ సమస్యపై ప్రధానమంత్రి మోడీ స్పందించకపోవడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ విమర్శించారు. గురువారం స్థానిక జఫర్గడ్ మండల కేంద్రంలో జరిగిన భారత్ బంద్ లో పాల్గొని మాట్లాడాతూ. దేశవ్యాప్తంగా నీట్ సమస్యతో 24 లక్షల మంది విద్యార్థులు వారి భవిష్యత్తు చిక్కుల్లో పడిందని ఆవేదన చెందుతుంటే కనీసం దేశ ప్రధాని స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. భారత దేశ ప్రధానిగా మూడవసారి ఎన్నుకుంటే కనీసం ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులపై కూడా అదే చిన్న చూపు చూడడం విచారకరమన్నారు. వైద్య విద్యలో ఇంత పెద్ద అవినీతి జరగడం, దీనిలో అధికారుల పాత్ర కూడా ఉందని, వారిపైన కఠిన మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు పరిధిలో నీట్ పరీక్ష అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా కరీంనగర్ ఎంపీ కేంద్రమంత్రి బండి సంజయ్ నీట్ విద్యార్థుల పై స్పందించకపోవడం ఏమాత్రం విద్యార్థులు సహించ బోరన్నారు. పదోవ తరగతి ప్రశ్నపత్రం లీకేజీ జరిగినపుడు బండి సంజయ్ విద్యార్థులకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, కాని ప్రస్తుతం దేశం మొత్తం నీట్ సమస్య వినపడ్తున్న ఏమాత్రం కూడా సోయిలేనట్టు వ్యవహరిస్తున్న బండి సంజయ్ కి తప్పకుండా విద్యార్థులు బుద్ధి చెప్తారన్నారు. ఎక్కడికి అక్కడబండి సంజయ్ ని అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షా మళ్లీ నిర్వహణ చేయాలన్నారు. ఎస్ ఎను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన విద్యార్థులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంపై ప్రధానమంత్రి స్పందించకపోవడంపై నిరసిస్తూ ఈ జరిగిన భారత్ బంద్ ను విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు,ప్రజలు సహకరించారని అన్నారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు అర్జున్,శ్రీకాంత్,చరణ్,చంటి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను ఆపండి.

**- ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం అందజేసిన**
**-ఉద్యమ కారుల సంఘ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కృష్ణారావు**
**-అక్రమ నిర్మాణం పై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్**
**-నిర్మాణ పనులను నిలుపుదల చేయాలని టౌన్ ప్లానింగ్ శాఖకు ఆదేశాలు**




తరంగాలు /ఖమ్మం టౌన్ జిల్లా కోర్టు, హైకోర్టు ల లో స్తల వివాదంపై వాదనలు జరుగుతున్న సందర్భంగా స్టేటస్కో ఉన్నప్పటికీ కొందరు భూ కబ్జాదారులు తమ భూమిని ఆక్రమించుకొని,మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేకుండా నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించారని , వెంటనే వీటిని నిలుపుదల చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి .కృష్ణారావు , ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి పత్రం తో పాటూ ఆ స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించిన కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ , మునిసిపల్ కార్పొరేషన్ అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమ నిర్మాణ పనులను పరిశీలించి , నిలుపుదల చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , రిటైర్డ్ సిఐ పుల్లురు నాగయ్య , దేవళ్ల నాగేశ్వరరావు , దొడ్డ శ్రీనివాసరెడ్డి , అఖిల్ , బాధితులు చేపూరి పద్మ , నైనీషా, నవ జ్యోత్ తదితరులు ఉన్నారు.

# ప్రతిరోజు గ్రామాల్లో చెత్త సేకరణ జరగాలి

**-పినపాకలో డిఎల్పిఓ ఆకస్మిక పర్యటన**



పినపాక/తరంగాలు పినపాక మండలంలో డిఎల్పిఓ సుదీర్ కుమార్ గురువారం సాయంత్రం ఆకస్మికంగా పర్యటించారు. పినపాక మండలం సీతంపేట గ్రామపంచాయతీలో ఈ పర్యటనలో భాగంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఈ.బయ్యారం గ్రామ పంచాయతీని సందర్శించి గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. దోమల నివారణకు చేపడుతున్న చర్యలు వంటివి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో రికార్డుల నిర్వాహణను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డును సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను, రోజువారి శానిటేషన్ పనులను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామాల్లో చెత్త సేకరణ జరగాలని, వార్డుల వారీగా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, కాలువలను ఎప్పటికప్పుడు పూడిక తీయించాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వదలాలన్నారు.ఈ పర్యటన లో ఆయన వెంట ఎంపీఓ వెంకటేశ్వరరావు, సెక్రటరీ జైపాల్ రెడ్డి, జ్యోతి, ఆదినారాయణ, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు లిరడపాక రాయల్ భీమ్ ఎంపిక



తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్: జిల్లా కేంద్రంలోని మిని స్టేడియంలో జరిగిన అండర్ 8 సంవత్సరాలు జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహించగా పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు జఫర్గఢ్ మండలం, తమ్మడపల్లి (ఐ ) గ్రామానికి చెందిన 4వ తరగతి విద్యార్థి రడపాక రాయల్ భీమ్ ఆదామ్ మాదిగ ఎంపిక కావడం జరిగింది. జిల్లాస్థాయిలో నిర్వహించిన పలు పోటీలలో రన్నింగ్, 50 మీటర్స్, 300 మీటర్స్, స్టాండింగ్ జంప్ కాంపిటీషన్లలో అన్నిపోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని పొందడం జరిగింది. ఈ సందర్భంగా ప్రథమ స్థానం పొందిన రాయల్ భీమ్ కు ఉపాధ్యాయులు, జిల్లా అధికారులు అభినందనలు తెలియజేయడం జరిగింది.యుపిఎస్ ప్రభుత్వ పాఠశాల తమ్మడపల్లి (ఐ )లో నాలుగో తరగతి చదువుతున్న రాయల్ బీమ్ జులై 07 తారీఖున హైదరాబాద్ గచ్చిబౌలి లో రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. చిన్న వయసులో క్రీడల పట్ల ఆసక్తిని కనబరిచడం, అన్ని పోటిల్లో మొదటి స్థానం రావడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ రాయల్ భీమ్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం పోరాడుదాం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య**



తరంగాలు ప్రతినిధి/జఫర్గడ్: దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పోరాడుదాం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాట్లాడుతూ దున్నేవాడికి భూమి కావాలని, వెట్టిచాకి విముక్తి కోసం, దొరలు జమీందారులు, ఎదిరించి ఎర్రజెండాల నాయకత్వం పోరాడుదాం అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో రైతులకు పది లక్షల భూమి పంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాట సుధాకర్, ఎస్.కె ఇక్బాల్, నల్ల తీగల శ్రీనివాస్ ,బంగారు చిరంజీవి, సిద్ధం సోమన్న, సాకి నర్సింగ్, తాటికాయల రేణుక, మారేపల్లి బాబు ,వెంకటేష్,నల్ల తీగల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులకు కేరాఫ్ అడ్రస్

# ఐనవోలు మండలం

-ఆదాయమే లక్ష్యంగా అడ్డదారులు తొక్కుతున్న వైన్స్ యజమానులు.

-మారుమూల పల్లెలకు సైతం ఆటోలలో మద్యం సరఫరా.

- అడిగేవారు... ఆపేవారు లేకపోవడంతో వైన్స్ యజమానుల బరితెగింపు.

-గ్రామాల్లో 24 గంటలు నిషా మత్తులో యువత,సామాన్య ప్రజలు.

-బెల్ట్ షాపులను అరికట్టాలంటున్న గ్రామస్తులు.

-గాఢ నిద్రలో సంబంధిత అధికారులు





**తరంగాలు ప్రతినిధి/ఐనవోలు:**

హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం బెల్ట్ షాపులకు కేరాఫ్ అడ్రస్ గా మారింది అని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఆదాయమే పరమావధిగా వైన్స్ షాపు యజమానులు అడ్డదారులు తొక్కుతున్నారు.ఎక్సైజ్ అధికారులు,వైన్స్ యజమానుల అండదండలతో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. ధనార్జనే ధ్యేయంగా మారుమూల గ్రామాలకు సైతం ఆటోలలో మద్యం సరఫరా చేస్తూ బెల్టు షాపులను పెంచి పోషిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. క్వార్టర్ పై 15నుంచి 20రూపాయలు, బీరు పై 20రూపాయలు ఎమ్మార్పీ కంటే అదనంగా వసూలు



చేస్తూ వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాపు నిర్వాహకుల ఇంటి వద్దకు మద్యం సరఫరా చేయడంతో గల్లీకి రెండు, మూడు చొప్పున బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లో త్రాగునీరు దొరుకుతుందో... లేదో తెలియదు కానీ మద్యం మాత్రం 24గంటలు అందుబాటులో ఉంచుతున్నారు.దీంతో యువత, సామాన్య ప్రజలు మద్యానికి బానిసై అనారోగ్యాల పాలవుతున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులు కావడంతో గ్రామంలో అల్లర్లు జరగడానికి మద్యం ప్రధాన కారణం అవుతుందని స్థానికులు అంటున్నారు.అయితే బెల్ట్ షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై పలు అనుమానాలకు తావిస్తుందని మండల ప్రజలు అంటున్నారు.వైన్స్ షాప్ యజమానులు నెల నెలా ఇచ్చే మామూళ్ళు తీసుకుంటూ ఎక్సైజ్ శాఖ అధికారులు వారి చేతుల్లో కీలు బొమ్మలుగా మారారని, అందుకే బెల్ట్ షాపుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ షాపులను అరికట్టడంతో పాటు వైన్ షాప్ యజమానులకు కొమ్ముకాస్తున్న సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వరంగల్ నగరం చదువులకు కేంద్రం విజ్ఞానానికి నిలయం

## అనేక కళాశాలకు పుట్టినిల్లు





**- మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

విదేశాలలో స్థిరపడ్డ మన తెలంగాణ ప్రాంత వ్యక్తులందరూ ముందుకు వచ్చి ఇక్కడ నగరాలలో మీ యొక్క వ్యాపార సంస్థలను ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇండస్ట్రీస్ కామర్స్, శాసనసభ వ్యవహార శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు.గురువారం హనుమకొండలోని రంజిత్ రావుల ఏర్పాటుచేసిన రాక్స్ ఐటీ సొల్యూషన్ ను ప్రారంభిస్తూ రావుల తన సొంత ప్రాంతం తన సొంత జిల్లా అనే ఆలోచన చేసి అమెరికాలో స్థిరపడి వ్యాపారం చేస్తూ ఇక్కడ స్థానికులకు సహాయం చేయాలని లక్ష్యంతో ఈ సంస్థను ఏర్పాటు చేశారని ఇది చాలా సంతోషకరమైన విషయం అన్నారు.ప్రతి ఒక్కరూ హైదరాబాదులోనే వ్యాపారం చేస్తూ అక్కడే స్థిరపడాలని ఉద్దేశంతో కాకుండా వరంగల్ నగరం కూడా చదువులకు కేంద్రంగా విజ్ఞానానికి నిలయంగా అనేక కళాశాలకు పుట్టినిల్లుగా నిలిచిందని ఇక్కడ ఉన్న మానవ వనరులు అమెరికా లేదా ఇతర ప్రదేశాలకు వెళ్లకుండా వారి ఇంటి వద్దనే సాఫ్ట్వేర్ ఉద్యోగాలు కల్పించాలని ఉద్దేశంతో ఇక్కడే చిన్న సూక్ష్మ మధ్య తరహా ముఖ్యంగా సాఫ్ట్వేర్ రంగానికి పెద్దపీట వేయాలని ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్యంలో భాగంగానే వరంగల్ ,ఖమ్మం, కరీంనగర్ ,నిజాంబాద్ లాంటి నగరాలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఈ ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో మన రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. ఇక్కడ సంస్థలు ఏర్పాటు చేసే వారికి పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు.ఇక్కడ ఉన్న విమానాశ్రయ నిర్మాణం పెండింగ్లో ఉందని ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే సమస్యను పరిష్కరించి విమానాశ్రయం ఏర్పాటు చేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.హన్మకొండ వరంగల్ సాఫ్ట్ వేర్ రంగానికి పరిమితం కాకుండా ఇక్కడ ఏర్పాటు చేయబోతున్న పరిశ్రమలు ముఖ్యంగా టెక్స్ టైల్ పరిశ్రమకు సంబంధించి నా వాటిని కూడా త్వరలో ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి తెలిపినట్లు చెప్పారు. సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించిన పాలసీని మా ప్రభుత్వం తీసుకొస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ తర్వాత వరంగల్ కు ప్రాధాన్యతను ఇస్తామని ఏ విధంగా హైదరాబాదును అభివృద్ధి చేసా మో అంతకంటే మెరుగ్గా ఇక్కడ అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రభుత్వపరంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి టీజీపీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేస్తామని, అలాగే ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి కల్పన చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రాక్స్ ఐటి సొల్యూషన్స్ స్థాపకులు రంజిత్ రావుల,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి.

**-సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి.**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో స్వామి వివేకానంద 122వ వర్ధంతి సందర్భంగా స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మహనీయులైన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి, జాతీయ పతాక రూపకర్త పింగిలి వెంకయ్య వర్ధంతి, భూమికోసం భుక్తి కోసం నిజాం విముక్తి కోసం ప్రాణాలు ఒడ్డిన దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఉమ్మడిగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి మాట్లాడుతూ మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని నేటి యువత సమాజంలో ముందుకు సాగాలని అన్నారు.వారి ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేయాలని,నిస్వార్ధ సేవతో దేశం కోసం ప్రాణాలర్పించినటువంటి నాయకులను మహనీయులను స్మరించుకుంటూ భావితరాలకు వారి యొక్క జ్ఞాపకాలను తెలియజేయాలని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంద గ్రామ మాజీ సర్పంచ్, వివేకానంద సేవా సమితి కార్యకర్త రాయపురపు కుమారస్వామి, నకరికంటి రవీందర్ , నాంపల్లి యాకయ్య, కారింగుల శ్రీనివాస్, కొట్టూరు రవి కత్తి రాజు, చీపురు వెంకటస్వామి, అమరావతి రాజు, అడుపరాజు, నాంపల్లి వెంకన్న, ఆబర్ల సాయిలు, దేవసాని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ను రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతాం






**-రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

వరంగల్ ను రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.గురువారం ములుగు రోడ్ లో ఉన్న లాల్ బహదూర్ కళాశాల స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కళాశాలలో స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా మేధావులకు నిలయమని అన్నారు.శ్రీధర్ బాబు ముందుగా కళాశాలలో ఉన్న లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి పూలమాల వేశారు. అనంతరం కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన స్వర్ణోత్సవ ముగింపు వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్బీ కళాశాలను స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ గా ఎంపిక చేస్తామన్నారు.ఎల్ బి కళాశాల విద్యార్థులకు మంచి బోధన అందిస్తూ 50 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఇంకో 50 సంవత్సరాల పాటు విద్య అందిస్తుందని అన్నారు. ఈ కళాశాల నుంచి ఎందరో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో ఇతర దేశాల్లో స్థిరపడ్డారని అన్నారు. ఈ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు కాబట్టి విద్యకు కావలసిన అన్ని రకాల ప్రోత్సాహం సీఎం అందిస్తారన్నారు. ప్రభుత్వ పరంగా రాబోయే కాలంలో ఎల్బీ కళాశాల లాంటి అనేక కళాశాలలు స్థాపించి విద్యార్థులకు మంచి బోధన అందిస్తామని అన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యంతో చదివి మన జిల్లాకు,రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్రెడ్డి,ఎల్బి కళాశాల చైర్మన్ కే నిరంజన్,సెక్రెటరీ కరస్పాండెంట్ ఈ రాజేంద్ర కుమార్,జాయింట్ సెక్రెటరీ రమేష్,ట్రెజరర్ ఆనంద్ కుమార్ బొల్లా పాల్గొన్నారు.

## శాకంబరి నవరాత్ర మహోత్సవములకు ఆహ్వానించిన

**-ఈవో శేషు భారతి ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

శనివారం 06-07-2024 నుండి 15 రోజులపాటు వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో జరుపబడనున్న శాకంబరి నవరాత్ర మహోత్సవములకు విచ్చేయవలసిందిగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖను ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి వెళ్లి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి శాకంబరి ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు.శాకంబరి ఉత్సవాల నేపథ్యాన్ని మంత్రి శ్రీనివాసరెడ్డికి కొండా సురేఖ వివరించగా ఆషాడ శుద్ధ పౌర్ణమి తేదీ 21-07-2024 ఆదివారం రోజున వరంగల్ కు విచ్చేసి మంత్రి కొండా సురేఖతో పాటు భద్రకాళి అమ్మవారిని తప్పకుండా దర్శించుకుంటానని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈవో శేషు భారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులకు తెలిపారు. ఈ ఓ మంత్రులకు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవదయ ధర్మాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ కు కమిషనర్ హనుమంతరావు లకు శాకంబరీ నవరాత్రుల ఆహ్వానాన్ని ఈవో అందజేశారు.ఈ కార్యక్రమంలో సుపరింటెంట్ విజయకుమార్ తదితరులు ఉన్నారు

## ఘనంగా స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలు



తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:

వర్ధన్నపేట మండల కేంద్రంలో స్వామి వివేకానంద 122 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మండల టీఆర్ యస్ పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి,అత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు,సీనియర్ నాయకులు సిల్వర్ కుమారస్వామి, జాన్ను రాములు,మండల యూత్ పోనుగోటి చందర్ రావు,మైనాల శ్యామలరావు,కొండేటి. సంపత్ ,పిట్టల.రాజు,కంజర్ల. రవీందర్,మదిషెట్టి.లక్ష్మణ్,పట్టణ యూత్ తిరుపతి .సురేష్, అయిత .ఎల్లయ్య, గబ్బిట.బాబు తదితరులు పాల్గొన్నారు.

## దయన్న జన్మదిన వేడుకలు



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:

వర్ధన్నపేట మండల కేంద్రములో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండలంలోని పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ శ్రేణు కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల టీఅర్యస్ పార్టీ అధ్యక్షులు తూళ్ళ .కుమారస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమండ్ల. ఎలెందేర్ రెడ్డి,అత్మ చైర్మన్ గుజ్జ.గోపాల్ రావు,సీనియర్ నాయకులు సిల్వర్.కుమారస్వామి, మాజీ సర్పంచ్ లు జాన్ను. రాములు,గుగులోతు.గోపాల్,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి.శ్రీనివాస్,మండల యూత్ పోనుగోటి.చందర్ రావు,కొండేటి. సంపత్,సిలైవర్. రాజు,పిట్టల.రాజు, కంజర్ల .రవీందర్ ,మదిషెట్టి.లక్ష్మణ్,పట్టణ యూత్ తిరుప .సురేష ్,మైనల.శ్యామలరావు, అయిత.ఎల్లయ్య,కంజార్ల. మహేష్,వేణు,బుచ్చిబాబు ,గబ్బిట.బాబు తదితరులు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ వరంగల్ జిల్లా సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**-అరూరి కుమార్ కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ వరంగల్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జూలై 8 9 తేదీలలో వరంగల్ మహానగరంలోని ఉర్సు గుట్ట ప్రాంతం రామ సురేందర్ భవన్లో నిర్వహించబడుతున్నాయి ఈ సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరూరి కుమార్ పిలుపునిచ్చారు.ఖిలా వరంగల్ పెట్రోల్ పంప్ సమీపంలోని అంబేద్కర్ నగర్లో సంబంధిత కరపత్రాల ఆవిష్కరించడం జరిగింది.ఖిలా వరంగల్ ఏరియా కార్యదర్శి ఆవుల ఉదయ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ....బిజెపి ప్రభుత్వం దళితులకు అన్యాయం చేసేందుకు అనేక కుట్రలు పన్నుతున్నదని,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని రద్దు చేయడానికి కుట్ర పన్నుతోందన్నార జిల్లా ఉపాధ్యక్షులు ఉసిల్ల కుమార్ మాట్లాడుతూ....దేశవ్యాప్తంగా దళితుల పైన గిరిజనుల పైన అనేక దాడులు జరుగుతున్నయని దళితులు మహిళలకు ఏమాత్రం రక్షణ లేని పరిస్థితులు వచ్చాయన్నారు.బిజెపిని బలపరచడం అంటే మతోన్మాద శక్తులను మానవ మారణ హోమాన్ని బలపరచడమేనని ఆయన చెప్పారు మతోన్మాదుల వల్ల దేశ సమైక్యతకు భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందన్నారు రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి రిజర్వేషన్లు పరిరక్షించుకోవడానికి దేశంలో వేల సంవత్సరాలుగా మెలుకొని ఉన్న కుల వ్యవస్థ దాన్ని బలపరుస్తున్న చాతుర్వర్ణ వ్యవస్థను సమూలంగా నాశనం చేయడానికి కుల నిర్మూలన దిశగా భారతదేశం పయనించడానికి సమగ్ర అవగాహన కల్పించడానికి కెవిపిఎస్ చైతన్య తరగతులు దోహదం చేస్తాయన్నారు.ప్రజలు సామాజిక ఉద్యమాలకు చేయూతనిచ్చి కెవిపిఎస్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని,సామాజిక ఉద్యమాలను బలపరచాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కేవీ పిఎస్ నాయకులు మైదం అరుణ్ మిత్ర, గాదె రాజు,గాదె నాగరాజు,నల్గొండ రాధ,నళిగంటి ఆదాయం,వినయ్, గోరికె ప్రవీణ్,గడ్డం రాజు,విజయ్ కంచర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు

# దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో దోపిడి రహిత సమాజం కోసం పోరాడాలి

**-బొట్ల.చక్రపాణి సిపిఎం జిల్లా కార్యదర్శి పిలుపు**




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

భూమికోసం భుక్తి కోసం వెట్టిచారికి విముక్తి కోసం దొరల,భూస్వాముల, జాగీర్దార్ల, నైజాం పాలకులపై సాగించిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో నేటి సమాజంలో ఉన్న దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్లచక్రపాణి పిలుపునిచ్చారు.గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలో 78వ వర్ధంతిని పురస్కరించుకొని దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ..... బాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా సాగిన మహత్తర విప్లవ పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని ఆ పోరాటంలో దొడ్డి మల్లయ్య కొమురయ్యలు ఎర్ర జెండా చేతబట్టి ఆంధ్ర మహాసభ నాయకత్వంలో దొరల ఆగడాలతో విసిగి వేసారిన ప్రజలను ఐక్యం చేసి భూస్వాముల జాగీర్దార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించి ఆ పోరాటంలో విస్నూరి దేశ్ ముఖలకు,గుండాల నైజాం పాలపై పిడికిలెత్తి అసువులు బాసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఆయన అన్నారు. ఆ పోరాటాన్ని ఆయన స్ఫూర్తిగా తీసుకొని నేటి సమాజంలో ఉన్న దోపిడీ అణిచివేత,అసమానతలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడమే దొడ్డి కొమురయ్యకు ఇచ్చే ఘనమైన నివాళులని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి ఎం చుక్కయ్య జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోత్ వీరన్న నాయకులు ఓరుగంటి సాంబయ్య, జంపాల

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana

**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**